# మనోహర్ లాల్

# వర్సెస్

# రాజస్థాన్ రాష్ట్రం

# జనవరి 22, 1996

## [J.S.వెర్మా మరియు B.N.కిర్పాల్, న్యాయమూర్తులు]

నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ చట్టము, 1985:

సెక్షన్ 50 – శోదించుట – గెజిటెడ్ అధికారి సమక్షంలో లేదా మేజిస్ట్రేట్ సమక్షంలో సోదా చేయాలా అనే దానిపై నిందితుడి ఎంపిక – కానీ సమీప గెజిటెడ్ అధికారి ద్వారా లేదా సమీప మేజిస్ట్రేట్ ద్వారా శోధన చేసే ఎంపిక అధికారి ద్వారా ఉపయోగించాలి మరియు నిందితుని ద్వారా కాదు – నిబంధన యొక్క అన్వయము స్పష్టంగా ఉంది మరియు దీనికి విరుద్ధమైన అభిప్రాయాన్ని తీసుకునే నిర్ణయం లేదు, త్రిసభ్య ధర్మాసనానికి సూచించాల్సిన అవసరం లేదు.

క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి: S.L.P.(CRL).నెం.184/96.

S.B.Crl.A.నెం.537/1993 యందు రాజస్థాన్ హైకోర్టు తేదీ 5.9.95 నాడు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వు నుండి.

వివేక్ గంభీర్ కొరకు S.K.గంభీర్, అప్పీలుదారు/పిటిషనర్ తరపున.

కోర్టు యొక్క ఈ క్రింది ఉత్తర్వు జారీ చేయబడింది:

పిటిషనర్ తరపున గౌరవ న్యాయవాది సమర్పించిన విషయం ఏమిటంటే, నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ చట్టము, 1985 (క్లుప్తంగా "N.D.P.S. చట్టము") లోని సెక్షన్ 50ని పాటించకపోవడం పిటిషనర్ యొక్క నేరారోపణను చట్టవిరుద్ధం చేస్తుంది. సయ్యద్ మొహమ్మద్. సయ్యద్ మరియు ఇతరులు వర్సెస్ గుజరాత్ రాష్ట్రం, (1995 (3) SCC 610) కేసులో ఈ కోర్టు నిర్ణయంపై ఆధారపడుతూ, N.D.P.S చట్టంలోని సెక్షన్ 50 ను తగిన విధంగా పాటించినట్లు నిరూపించే భారం ప్రాసిక్యూషన్ పైన ఉందని గౌరవ న్యాయవాది పేర్కొన్నారు. ప్రస్తుత కేసులో, హైకోర్టు ఈ ప్రశ్నలోకి వెళ్లి, N.D.P.S. చట్టంలోని సెక్షన్ 50 ని పాటించినట్లు స్పష్టమైన నిర్ధారణను నమోదు చేసిందని చెప్పడానికి సరిపోతుంది, నిందితుడికి నిబంధనలో పేర్కొన్న ఎంపిక

ఇవ్వబడింది మరియు ఆ ఎంపికను ఉపయోగించిన తరువాత, అతను గెజిటెడ్ అధికారి సమక్షంలో శోధించబడ్డాడు.

పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, N.D.P.S. చట్టము సెక్షన్ 50 యొక్క అవసరం ఏమిటంటే, నిందితుడికి గెజిటెడ్ అధికారి సమక్షంలో లేదా మేజిస్ట్రేట్ సమక్షంలో శోధించాలనుకుంటున్నారా అని ఎంచుకునే అవకాశం కూడా ఇవ్వాలి. ప్రస్తుత కేసులో పిటిషనర్కు ఈ తదుపరి ఎంపిక ఇవ్వబడలేదని తెలుపబడినది. N.D.P.S. చట్టంలోని సెక్షన్ 50 ని ఇలా నిర్మించడాన్ని మేం అంగీకరించలేము. ఈ నిబంధన ప్రకారం నిందితుడు గెజిటెడ్ అధికారి లేదా మేజిస్ట్రేట్ సమక్షంలో శోధించాలనుకుంటున్నారా అని చెప్పడానికి మాత్రమే అవకాశం ఇవ్వాలి; మరియు నిందితుడు ఆ ఎంపికను ఉపయోగించిన తరువాత, ఆ ప్రక్రియను పూర్తి చేయడంలో అనవసరమైన ఆలస్యాన్ని నివారించడానికి, ఆ ప్రయోజనం కోసం సౌకర్యవంతంగా అందుబాటులో ఉన్న సమీప గెజిటెడ్ అధికారి లేదా సమీప మేజిస్ట్రేట్ సమక్షంలో శోధించడం సంబంధిత అధికారి బాధ్యత. N.D.P.S. చట్టంలోని సెక్షన్ 50 నుండి స్పష్టంగా ఉంది, దీని ద్వారా నిందితుడికి ఇవ్వబడిన ఎంపిక శోధన చేస్తున్న అధికారి అతనిని శోధించాలనుకుంటున్నారా లేదా సమీప అందుబాటులో ఉన్న గెజిటెడ్ అధికారి లేదా సమీప అందుబాటులో ఉన్న మేజిస్ట్రేట్ సమక్షంలో ఎంచుకోవడం మాత్రమేనని స్పష్టమవుతుంది. సమీప గెజిటెడ్ అధికారి లేదా సమీప మేజిస్ట్రేట్ యొక్క ఎంపికను, శోధన చేసే అధికారి చేయవలెను కానీ నిందితులు కాదు.

ప్రత్యేక అనుమతి పిటిషన్ (Crl) నెం.2546/1995 రఘ్బీర్ సింగ్ వర్సెస్ హర్యానా రాష్ట్రం యందు తేదీ 8.1.1996 నాడు ఇచ్చిన ఉత్తర్వును కూడా న్యాయవాది ప్రస్తావించారు, ఇందులో ఆయన ప్రకారం, దాఖలు చేసిన రెండో పిటిషన్లో ఉన్న ప్రశ్నను ఇంతవరకు ఏ నిర్ణయమూ నిర్ణయించలేదనే కారణంతో త్రిసభ్య ధర్మాసనం ఇదే ప్రశ్నను నిర్ణయం కోసం సూచించింది. దీనికి విరుద్ధమైన దృక్పథంతో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెబితే సరిపోతుంది,మరియు మా అభిప్రాయం ప్రకారం, అన్వయము స్పష్టంగా ఉన్నందున, ఈ కేసును త్రిసభ్య ధర్మాసనానికి పంపడం మాకు అనవసరం.

ప్రత్యేక అనుమతి పిటీషను కొట్టివేయబడినది.

పిటీషను కొట్టివేయబడినది.

అనువదించినవారు ARK.

అనువదించిన పేజీల సంఖ్య – 5.